
# జిల్లా అదనపు కలెక్టర్ గా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అదనపు బాధ్యతల స్వీకరణ

మిర్యాలగూడ,ఏప్రిల్ 24, (
మిర్యాలగూడ,ఏప్రిల్ 24, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఐ ఎ ఎస్ అధికారి నారాయణ్ అమిత్ మాలెం పాటి గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో అంజయ్య, తదితర అధికారులు, అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ ను పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం గా చేపట్టాలి

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలి.

అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచన

ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ .



## భూభారతి చట్టం దేశంలోనే

# విప్లవాత్మక చట్టం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- రైతుకు భూమికి అవినాభావ సంబంధం
- భూ భారతి తో 99 శాతం సమస్యల పరిష్కారం
- రెండు సంవత్సరాల్లో శివన్న గూడెం రిజర్వాయర్ పూర్తి చేస్తాం
- ప్రతి డిసెంబర్ 31న భూ రికార్డులు గ్రామంలో ప్రదర్శిస్తాం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఏప్రిల్ 24, మర్రిగూడెం (ప్రజా జ్యోతి ప్రతినిధి): భూ భారతి చట్టం దేశంలోనే ఒక విప్లవాత్మక చట్టమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదసుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోలేక

## భూ సమస్యల పరిష్కారమే....

# భూభారతి చట్టం లక్ష్యం



- అధికారులు నేరుగా వచ్చి భూసమస్యలపై దరకాస్తులు తీసుకుంటారు
- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ఇంద్రియాలలో సన్నబియ్యం బువ్వతిన్న ఎమ్మెల్యే కుంభం

## భూ భారతి చట్టంపె

# అవగాహన సదస్సు



## ఓపెన్ టెన్త్ పరీక్షలో..

# ఓపెన్ గా ఆక్రమాలు...!

- ఒకరికి బదులు మరొకరు పరీక్ష కు హాజరు
- సబ్ కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ తనిఖీ
- ఇద్దరిపై కేసు నమోదు

మిర్యాలగూడ, ఏప్రిల్ 24,( ప్రజాజ్యోతి ):



# వడదెబ్బతో వ్యక్తి మృతి




**నడిగూడెం, ఏప్రిల్ 24 ,ప్రజా జ్యోతి:**వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రానికి చెందిన కాసాని సత్యం తండ్రి గోపయ్య వయసు 75 సంవత్సరాలు బుధవారం వడదెబ్బతో మృతి చెందాడు. గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని సత్యం పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో గడ్డం మల్లేష్ యాదవ్, కాసాని వెంకన్న, వల్లెపు శ్రీను, గుంజ తిరుమలేష్, గుంజ మురళి తదితరులు పాల్గొన్నారు

## తాలు తేమ ఉంటే ఒడ్లు ని తూర్పాల పట్టవలసిందే



**మునుగోడు ఏప్రిల్24 ప్రజా జ్యోతి న్యూస్** మునుగోడు మండలంలో కోంపల్లి సెంటర్ ను శేఖర్ రెడ్డి గారు సంబంధించి ధాన్యం కొనుగోలు చేసిన బుక్స్ ను పరిశీలించడం జరిగింది రైతుల తోటి మాట్లాడటం తేమ తాలు ఉంటే తప్పకుండా తూర్పా ల పట్టాలని తర్వాతే ధాన్యం కొనుగోలు చేయవలసి వస్తుందని కోనుగోలు చేసిన రైతులకు త్వరగా బిల్లు సబ్మిట్ చేయాలి అన్నారు వారి వేంట డి మైసేశ్వరరావు,సిసి అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు,విఓఏ లు మరియు రైతులు పాల్గొన్నారు

## పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ గ్రంథాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్



**భువనగిరి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ చెందిన పల్లెపు పద్మ ఎల్లేష్,కూతురు మల్లేశ్వరి వివాహానికి,పోలిశెట్టి అనిల్ కుమార్,మాజీ కౌన్సిలర్ మాజీ జిల్లా,గ్రంథాలయ డైరెక్టర్ పోలిశెట్టి,ఫౌండేషన్ చైర్మన్ వివాహానికి వెళ్లి ఆశీర్వదించి పోలిశెట్టి,ఫౌండేషన్ ద్వారా5116/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్య క్రమంలోవారి పల్లెపు, ఎల్లయ్య,వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని శ్రీనివాస పంక్షన్ హాల్ నందు రంగండ్ల తండా గ్రామానికి చెందిన ఆంగోతు శ్రీరాములు నాయక్ కుమారుడు రమేష్ - పూజ శ్రీ గార్ల వివాహ రిసెప్షన్ మహొత్సవానికి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తిరుమలగిరి సాగర్ మండల తాజా మాజీ ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ పాండు నాయక్, నాయకులు ఫకీరా నాయక్, శర్మన్ నాయక్, లాలు నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, మోహన్ నాయక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

### - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయ నాయుడు డిమాండ్



**నడిగూడెం ,ఏప్రిల్ 24 ,ప్రజా జ్యోతి:** త్వరలో కేంద్రం చేపట్టనున్న జనగణన లో కులగణన చేపట్టి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో బీసీ నాయకులతో కలిసి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... ఐదు శాతం కూడా లేని వారికి పది శాతం రిజర్వేషన్ కల్పించడం ఏమిటని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు శాపంగా మారాయని 2021 నుంచి జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు కావడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలను గత కొంత కాలంగా నిశితంగా పరిశీలిస్తే.... బీసీ ఉద్యమాలు ఊపందుకున్న విషయం స్పష్టం అవుతుందని, గతంతో పోలిస్తే బీసీల మధ్య మానసికమైన ఐక్యత ఏర్పడిందని అది ఉద్యమ రూపం దాల్చితే ఫలితాలు ఎంతో సంతృప్తికరంగా ఉంటాయని, బీసీ ఉద్యమం అంటే ఏ ఒక్కరికో వ్యతిరేక ఉద్యమం కాదని అది కేవలం బీసీల హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాలు అని, ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే అన్ని రాజకీయ పార్టీలు అన్నీ బీసీ ఉద్యమకారులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జనగణలలో కుల గణన చేపట్టి ఏ జనాభా నిష్పత్తి ఎంత ఉంటే వారికి అంతే నిష్పత్తిలో రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయడమే పరిష్కారం మార్గం అని అలా చేయకపోతే ఈ స్వతంత్ర భారతదేశంలో ఓబీసీలు మోసపోయిన ప్రజలు గానే చరిత్రలో మిగిలిపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో త్వరలో అన్ని జిల్లాల్లో జనగణనలో కులగణన చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనునట్లు ధనుంజయ నాయుడు తెలిపారు. ఆయన వెంట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి నాయకులు యలగొండ నాగేశ్వరరావు ఉన్నారు

# రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషకారం

### -రైతులకు భూమి పై హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టమే భూ భారతి

### శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం

### - నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి








**నల్గొండ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషమని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉందని, భూమికోసం ప్రజా ఉద్యమాలు జరిగిన సందర్భాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.అలాంటి గడ్డ పై రైతులకు భూమి పై హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టమే భూ భారతి అని ఆయన అన్నారు. భూ భారతి (భూమి హక్కుల చట్టం 2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా, చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో సాగుకాలం లేదని, పిఓబిలో భూములను నిషేధం లో ఉంచితే ఆ సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులోని సిసిఎల్ఏ కి వెళ్లాల్సి వచ్చేదని, ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమని, అలాగే ఒక సర్వే నంబర్లో ఏదైనా వివాదం వస్తే సర్వేనెంబర్ మొత్తాన్ని పి ఓ బి లో పెట్టేవారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నూతనంగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ భూ భారతి చట్టం వల్ల 90 శాతం సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు, ప్రజలు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతంలో శివన్న గూడెం రిజర్వాయర్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం డిపిఆర్ చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం 1800 కోట్ల రూపాయలతో ఏదుల నుండి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అన్నారు. ఇంకా మరికొన్ని ప్రాజెక్టులు వచ్చేలా సాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. అయితే ఇటీవల కాలంలో చండూర్ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తున్నాయని, ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం ఏర్పడి రైతులు ఈ ప్రాంతాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గతంలో ధరణిలో కొన్ని భూములు పిఓబి లో ఉండేవని, పిఓబి లో ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, 14 నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికీ ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్కోసారి సర్వే నంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయేదని, సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నంబర్ మొత్తం పిఓబి లో ఉండేదని తెలిపారు. వీటన్నిటికీ భూ భారతిలో వెసులుబాటు ఉందన్నారు. అలాగే లే ఔట్లకు సంబంధించి పరిష్కారం, సాదా బైనామాలు పరిష్కారం కూడా భూ భారతిలో ఆర్డీవోకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా మోకా మీద ఉన్న వారిని నిర్ధారించి రైతులకు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. రైతులు వారికి పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే రికార్డులను సవరించే వేసులు బాటు భూ భారతిలో ఉందని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆయా మండలాలలో గ్రామంలో భూముల వివరాలన్నింటిని అందరికీ ప్రదర్శించే విధంగా గ్రామపంచాయతీలో నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని, వీటిని ఎవరైనా చూసుకోవచ్చు అని చెప్పారు. నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి,భూ భారతి చట్టానికి గల తేడాలను, వ్యత్యాసాలను వివరించారు. అంతకుముందు తహసిల్దార్ దశరథ్ భూ భారతి చట్టంలోని విభాగాలు, లాభాలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**- భూ భారతి చట్టం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన చట్టమే భూ భారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి( భూమి హక్కుల చట్టం- 2025) పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతంలో ఉన్న ధరణి చట్టంలో అనేక సమస్యలను రైతులు, అధికారులు ఎదుర్కొన్నారని, అయితే వాటన్నిటిని తొలగించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం అందరితో ఆలోచించి భూ భారతి చట్టాన్ని తెచ్చిందని చెప్పారు. భూ భారతి చట్టం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్, సాదాబైనామాల సమస్యల పరిష్కారం, సరిహద్దుల వివాదాల పరిష్కారం, మ్యుటేషన్, రిజిస్ట్రేషన్, తదితర అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందని అన్నారు. అసైన్మెంట్ భూములన్నింటిని భూ భారతిలో రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందని, అయితే ఈ వెసులుబాటు ధరణిలో లేకుండేదని, రైతులు అసైన్మెంట్ ద్వారా వచ్చిన భూములను అమ్మడం, కొనడం చేయవద్దని కోరారు. గ్రామస్థాయిలో భూముల సమస్యలు తెలుసుకోవడం, రికార్డుల నిర్వహణ వంటి వాటికోసం గతంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను తీసివేయడం జరిగిందని, తిరిగి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడం, వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారులను నియమించనుందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పదివేల 590 మంది గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులకు తరచూ వచ్చే సర్వే సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించబోతున్నదని, దీని ద్వారా భూములకు సంబంధించిన వివాదాలు ఏర్పడినప్పుడు సర్వే చేయించడమే కాకుండా, ఆ భూములకు మ్యాపులను ఏర్పాటు చేసి పట్టా పాస్ పుస్తకంలో వాటిని పొందుపరిచేందుకు ఒక మంచి అవకాశం ఉందని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే భూములకు సంబంధించిన రికార్డు ఉండే విధంగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూదార్ కార్డును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుందని చెప్పారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవ దారుకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టంలో అధికారులు తప్పు చేస్తే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించబడతారని, తిరిగి ఎలాంటి ఉద్యోగానికి తీసుకోవడం జరగదని హెచ్చరించారు. అయితే భూమి కబ్జాలో ఉన్నంత మాత్రాన రైతుకు హక్కు రాదని,ఫ్లో చార్ట్ తో పాటు, అన్ని రకాల డాక్యుమెంట్లు, రికార్డు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని, గత చట్టం ధరణిలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని ,కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, అలాంటి తప్పులన్నింటినీ సరిచేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. నల్గొండ ప్రాంతంలో భూముల కోసం పోరాటం చేసిన సంఘటనలు ఉన్నాయని, భూదాన్ భూములు, దేవాదాయ భూములు, అసైన్డ్ భూములు, అన్ని రకాల భూములు నల్గొండలో ఉన్నాయని, భూములు ఎక్కువగా ఉన్నచోట సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయని, అయితే భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు ప్రాంతం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంగా ఉన్నందున వాగులే ఆధారంగా ఉన్నాయని, అయితే ఈ మధ్యకాలంలో వాగులు సైతం ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే మునుగోడు అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ప్రాజెక్టులను తీసుకొచ్చి పూర్తిచేయాల్సిన అవసరం ఉందని, ఇందిరమ్మ ఇండ్లతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మునుగోడు ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధరణి మహామ్మారి బారి నుండి రైతులను బయటపడవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ డి ఓ శ్రీదేవి మాట్లాడుతూ భూ భారతి చట్టం లోని వివిధ విభాగాలు, వాటి ప్రాధాన్యతలను తెలియజేశారు. తహసిల్దార్ నరేష్, డిప్యూటీ తహసిల్దార్ నరేందర్ భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, ఎంపీడీవో శాంతకుమారి, తదితరులు ఈ అవగాహన సదస్సు కు హాజరయ్యారు.



# ఘనంగా బి ఆర్ ఎస్ యువ నాయకులు జే వై జే ఫౌండేషన్ అధినేత జడల యషీల్ గౌడ్ జన్మదిన వేడుకలు



**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**భువనగిరి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు జే,వై,జే,ఫౌండేషన్ అధినేత,ఎన్ ఆర్ ఐ,జడల యషీల్ గౌడ్ జన్మదిన వేడుకలు,భువనగిరి పట్టణం లో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న,భువనగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆలేరు,మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,మాజీ గ్రంధాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ కేక్ కట్ చేసి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ మృదు స్వభావి,పేద ప్రజలను ఆదుకునే ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడిచే యువ నాయకుడు పార్టీ కోసం పరితపించే లీడర్,యశీల్ గౌడ్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని మనసారా దీవించారు.ఈ జన్మదిన వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజ నేయులు,భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏ వి,కిరణ్,జనరల్ సెక్రటరీ రచ్చ శ్రీనివాస్ రెడ్డి,బి ఆర్ ఎస్ వి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తుంగ బాలు,ఇట్టబోయిన గోపాల్ మరియు కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.



## చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ
## ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి

**- నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**





**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి):** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్థిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు నిండుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి లో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి హామీల అమలు మరిచి సామాన్య ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, తిరిగి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ జడ్పీటీసీ అంగోతు సూర్య భాష్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు నాయక్ , బిక్షనాయక్, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, రమణ రాజు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి తిరుమల్, పెద్దిరాజు, శాగం కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు పాదపూజ.!



**హాలియా,ఏప్రిల్24(ప్రజా జ్యోతి) :** నైతిక విలువలు మృగ్యమైతున్నాయి.సమాజంలో కనీస విలువలు కనుమరుగవుతున్న పరిస్థితుల్లో తమ కంటిపాపలైన చిన్నారులు తమ సున్నిత హస్తాలతో తమ పాదాలు కడుగుతుంటే ఆ తల్లిదండ్రులు ఉప్పొంగి పోయారు. క్రమశిక్షణ నైతిక విలువలు సామాజిక సంస్కారం మొదలైన అంశాలు పెంపొందించడంలో కృషి చేస్తూ విద్యార్థులను సత్ప్రవర్తన వైపు నడిపిస్తూ కృత కృత్యులవుతున్నారు. మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సర్కారు బడి చల్లని వడి అనే వాక్యాన్ని నిజం చేస్తూ ఎన్నో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ వాడిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారు.ఆ క్రమంలోనే గురువారం తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో విద్యార్థులకు తల్లిదండ్రుల గొప్పతనాన్ని సమాజంలో పాటించవలసిన నైతిక విలువలు అమ్మానాన్నల కష్టాన్ని తమ బిడ్డల కోసం తల్లిదండ్రులు పడే ఆరాటాన్ని విద్యార్థులకు కళ్ళకు గుచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విలువలు కనుమరుగవుతున్న వేళ తల్లిదండ్రులని గౌరవించే గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నేటి సమాజానికి ఎంతైనా అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జై నిర్మల.ఉపాధ్యాయులు మాధవి, దివ్యలక్ష్మి,సరిత తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 'టైమ్స్'విద్యార్థుల ప్రభంజనం


**- అభినందించిన కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్, ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న లు**




**భువనగిరి,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్,పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కార్పొరేట్,జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు.ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంగ లిఖిత 468/470, బైపీసీ విభాగంలో ఇఫత్ కౌసర్ 436/440,సిఇసి విభాగంలో దీక్షిత 493/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో సిమ్రాన్,కుమారి 972/1000, బైపీసీ విభాగంలో విద్యార్థిని నిహారిక 979/1000,సిఇసి విభాగంలో విద్యార్థిని వినూత్న 980/1000 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా,కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆయా విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు.ఈ మేరకు బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్య క్రమంలో,రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తోపాటు కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్,డైరెక్టర్ అమితేష్ రాయ్ లు మెమొంటెలు అందజేసి విద్యార్థులను అభినం దించారు.ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ బోటని వెంకన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, సభ్యత,నైతిక విలువలతో కూడిన విద్యను మేము విద్యార్థులకు అందిస్తు న్నామని తెలిపారు. అనుభవ జ్ఞులైన లెక్చరర్లతో పాఠాలను, బోధించడం,విద్యార్థుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ మాట్లాడుతూ అత్యుత్తమ, విద్యను అందించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కుల ను సాధించారని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదువుతున్నా రని అందుకే మంచి ఫలితాలు అందిస్తు న్నారని పేర్కొన్నారు.ఇదే తమ కళాశాల విద్యార్థుల విజయ రహస్యమని అన్నారు. భవిష్యత్తులో,కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.స్వామి,మహమ్మద్ రఫీ, రమేష్,ఎం సునీల్ కుమార్, శ్రీనివాస్,పిట్టల అంజనే యులు,శిరీష దీపిక, మౌనిక, మాటూరి ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం



**భువనగిరి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ,గురుకుల కళాశాల భువనగిరి విద్యార్థుల ప్రతిభ చాటారు.సీనియర్ ఇంటర్ బైపిసి లో షేక్ ఖాసీం 986/ 1000,యం.డి సోహెల్ 970/ 1000,యం.పి.సిలోతళారి భరత్ 978/1000,షేక్ షరీఫ్ బాబా 960/1000,షేక్ ఆఫ్రిద్, 945/1000, మార్కులు సాధించగా 98% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్ యం.పి.సీ లో ఏ.రోహన్ 461/470 ఏ.విక్రమ్ 459/470,కె మహేందర్ 447/470 బైపిసి లో కె.పృధ్వి రాజ్ 404/440, కె.చరణ్ తేజ 400/440, సాధించగా 97% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మరియు రీజినల్ కో ఆర్డినేటర్ గంద్ర శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లి దండ్రుల ను అభినం దించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 4-5 సంవత్సరాల నుండి మైనారిటీ గురుకుల కళాశాల, విద్యార్దులు, ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రగతిపథంలో నడుస్తున్నారని అన్నారు.ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన,కళాశాల ఉపాద్యాయ బృందాన్ని కూడా అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం గా చేపట్టాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలి.**

**అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచన**

**ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ .**





**మోత్కూరు, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారాపరిశీలించారు.రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్ల నిర్వహణ ను సజావుగా నిర్వహిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనిఅడిగి తెలుసు కున్నారు.వేసవికాలంలో టెంట్ , త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తేవాలని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలన్నారు.రైతులను అప్రమత్తపరుస్తూఎప్పటికప్పుడు తేమశతాన్ని పరిశీలిస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలుచేయాలన్నారు.ధాన్యం వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.






**మోత్కూరు ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు.గురువారం మోత్కూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ,ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశ పెట్టిందని ఆరో ఓ ఆర్ చట్టం తో భూ సమస్య పరిష్కారం అవుతుందని,ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు.భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు.భూ కబ్జాలు, ఆక్రమణలు ఇక పై జగవని , భూమికి మరింత భద్రత భించన ఎన్నదన్నారు.భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ రిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, ఆర్డీఓలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి

**- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు**



**హుజూర్ నగర్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి రిఫరెన్స్ తో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తమ్మిశెట్టి రామకృష్ణకి 35000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,బాధితులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రావు మాట్లాడుతూతెలంగాణలోనీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా కార్పొరేట్ హాస్పటల్లో కూడా నాణ్యమైన వైద్య సదుపాయం పొందుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల ఆర్థిక సాయం 35000 అందజేస్తుంది. దానితోపాటు అత్యవసర చికిత్సలు అవసరమైన సందర్భంలో ఎల్ వో సి సిస్టంలో కూడా పేదవారి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తూనే సొంత ఖర్చులతో వైద్య సాయం పొందిన కూడా వారికి ఆర్థిక భరోసా కల్పించు టకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా ఆర్థిక సహాయం అందజేస్తూ ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అండగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టిన తర్వాత స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం కంటే అత్యధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం పొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేపాల్, పాలకూరి లాలు లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలి

**- ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి**

**- నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి**

**నిడమనూరు ,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):** రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి పిలుపునిచ్చారు.ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని అన్నారు.గురువారం మండలంలోని వేంపాడు స్టేజి వద్ద నిడమనూరు, మాడుగులపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి హాజరైయ్యారు .అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి స్థాపించి 25 సంవత్సరాల నిండుతున్న నేపథ్యంలో ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ముఖ్య నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి, ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్,మాజీ యం.పి.పి ముఖ్య సలహాదారుడు బొల్లం రవి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటి సత్యపాల్ ,ప్రధాన కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు,మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల సైదులు, ధర్మాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ చింతరెడ్డి యాదగిరి రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కళావతి, బిఆర్ఎస్ నాయకులు బొల్లం సైదులు,నిడమనూరు పిఏసిఎస్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య గౌడ్,ధన్ పాల్ రెడ్డి, పెదమాము మధు,లక్ష్మారెడ్డి,మేకల అనిల్ , మాజీ సర్పంచులు,,మాజీ యం.పి.టి.సి లు, పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ,పాల్గొన్నారు.



## "క్రెడాయ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్" కు సన్మానం

**చిట్యాల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)** క్రెడాయ్ జాతీయ కార్యవర్గంలో ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా ఎన్నికైన సందర్భంగా చిట్యాల వాసి గుమ్మి రాం రెడ్డిని చిట్యాల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు.హైద్రాబాద్ కొండాపూర్ లోని ఆయన కార్యాలయంలో కలిసి జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి,కోమటిరెడ్డి రాం రెడ్డి,వరకాంతం నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,ముప్పా శ్రీనివాస రెడ్డి,కోమటిరెడ్డి అమరెందర్ రెడ్డి,కాకులారపు బోర్రా రెడ్డి,గంట శ్రీనివాస రెడ్డి,కొనతం సత్తిరెడ్డి,ఏనుగు సుధాకర్ రెడ్డి, యాస సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం చక్కని అవకాశం:కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- 90% భూ సమస్యలు ఎమ్మార్వో కార్యాలయంలో లో పరిష్కారం**

**- సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదు**



**నల్గొండ ఏప్రిల్ 24, గట్టుప్పల్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టం పట్ల రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం ఆమె గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధరణిలో అనుభవదారు కాలం లేదని భూ భారతిలో అనుభవదారుకు హక్కు కలిగించే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం పూర్తిగా అమల్లోకి వస్తుందని, అందువల్ల రైతులు వారికున్న భూ సమస్యలపై దరఖాస్తులను ఎమ్మార్వోకు సమర్పించుకోవాలని చెప్పారు. ఇందుకుగాను ఏలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, గతంలో గేట్ల పంచాయతీ భూముల అన్యాక్రాంతం విషయంలో సర్వే కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తాము ఏమి చేయలేకపోయామని, ముఖ్యంగా సర్వేయర్ల కొరత వల్ల సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించేందుకు ఇప్పుడు లైసెన్సుడ్ సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. రైతుల భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుందని, దీనిద్వారా ఎవరు భూములను కబ్జా చేసేందుకు అవకాశం ఉండదు అన్నారు.భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే పరిష్కారం ఆర్డిఓ, తహసిల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని,అప్పీళ్లకు అవకాశం కూడా లేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా దాదాపు 90% సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని,లేదంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కుఅప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. చండూరు ఆర్డిఓ శ్రీదేవి మాట్లాడుతూ ధరణికి, భూ భారతి చట్టానికి ఉన్న వ్యత్యాసాలను తెలియజేశారు. అంతేకాక భూ భారతిలో సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాము అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య వేదికఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు పహల్గాం లో ఉగ్రదాడి అమానుషం



**- ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి బడుగుల సైదులు, పంది తిరపయ్య, ముత్తవరపు రామారావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి,ఖాజా మియా, జానకిరామ్, బాబు, జి ఎల్ ఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు.....**



**మోతె ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,ఈ దాడిని దేశ ప్రజానికమంతా ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణరపి ాతంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు.ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారత దేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు పరస్పర సహకారం సహనం తో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని అన్నారు పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే ఉరితీసి చంపేయాలి.

**-మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి.**

**మునగాల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):-** జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదానప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టులకు కాల్చి చంపడం దారుణం అని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇది క్షమించారని నేరం భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయ ంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారతదేశ ఆత్మస్థైర్యం ను దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రక్తపాత ంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవా దుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని, ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమనయంతో ?ప్రపంచంలోని ఒక గొప్ప శాంతియూత , దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాద సంస్థలు ఇంకా ఎక్కడ లేకుండా ఏరి పారేయాలని కోరు తు న్నాను. దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని , మునగా ల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి కోరారు.

## జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు నివాళులు

**ఆత్మకుర్ ఎం ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)**జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి చాలా అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు ఎలిమినేటి మురళీకృష్ణ మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ పోతగాని మల్లేశం గౌడ్ దొంతరబోయిన మురళీకృష్ణ మొలుగురి కరుణాకర్ యువజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పెళ్ళి కావట్లేదని మనస్థాపం తో. రైలుకింద పడి ఆత్మహత్య



**మిర్యాలగూడ, ఏప్రిల్ 24,( ప్రజాజ్యోతి ):** వయసు పైబడుతున్నా పెళ్లి కావట్లేదు అన్న మనస్థాపనతో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండా వద్ద చోటు చేసుకుంది. రైల్వే ఏఎస్ఐ డి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని రామ్ నగర్ బంధానికి చెందిన చల్లా కళ్యాణ్ (27) కొంతకాలంగా తనకు సకాలంలో పెళ్లి కావట్లేదని తీవ్ర మనస్తాపంతో ఉన్నాడని తెలిపారు. బుధవారం బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై వచ్చిన కళ్యాణ్ గురువారం తెల్లవారుజామున రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి చల్లా లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు.

**-హాజరుకానున్న ఎమ్మెల్యే, కలెక్టర్.**



**మునగాల ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమానికి కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హాజరుకానున్నారు కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పహెల్గాం ఘటన అమానుషం

**- హాలియాలో కొవ్వొత్తులతో మానవహారం**




**హాలియా,ఏప్రిల్24(ప్రజా జ్యోతి)** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడుల్లో అమరులైన భారత దేశ పౌరులకు గురువారం రాత్రి హాలియా మున్సిపాలిటీలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అంతకుముందు హాలియా బస్టాండ్ నుండి ప్రధాన రహదారులు కొవ్వొత్తులతో అఖిలపక్ష పార్టీల నాయకులు,పౌరులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాద ముసుగులో పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలని పౌరులు కోరారు.అనంతరం హాలియా సెంటర్ లో మానవహారం నిర్వహించి మృతుల కు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో ప్రజల పక్ష పార్టీలు నాయకులు కే.చంద్రశేఖర్,చెన్ను వెంకటనారాయణ రెడ్డి,సుధాకర్ రెడ్డి,నల్లగొండ సుధాకర్,వర్ర వెంకట్ రెడ్డి,నరేష్,ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,యశోద, వరలక్ష్మి,వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దేశంలోనే విప్లవాత్మక చట్టం

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**రైతుకు భూమికి అవినాభావ సంబంధం**

**భూ భారతి తో 99 శాతం సమస్యల పరిష్కారం**

**రెండు సంవత్సరాల్లో శివన్న గూడెం రిజర్వాయర్ పూర్తి చేస్తాం**

**ప్రతి డిసెంబర్ 31న భూ రికార్డులు గ్రామంలో ప్రదర్శిస్తాం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







**నల్గొండ ఏప్రిల్ 24, మర్రిగూడెం (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టం దేశంలోనే ఒక విప్లవాత్మక చట్టమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదసుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారు భూమికి రైతుకు అవినాభావ సంబంధం ఉంటుందని భూమిని నమ్ముకొని దేశంలో ఎంతోమంది బ్రతుకుతున్నారు అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ధరణి పోర్టల్ కొద్దిమందిని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భూ భారతి వంటి విప్లవాత్మక చట్టాన్ని తెచ్చింది అన్నారు. భూ భారతి వల్ల 99% సమస్యలు తహసిల్దార్,ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలా అధికార వికేంద్రీకరణ చేయడం జరిగిందని తెలిపారు. భూముల విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎక్కడైనా భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగినట్లయితే తమ దగ్గరకు రావాలని ఆయన పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో భూ భారతి చట్టంలో మరిన్ని వేసులుబాట్లు కల్పించి రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు భూముల విషయంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేయడమే కాకుండా, అందరికీ అవగాహన కల్పించాలని మండలాల లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని, అలాగే లైసెన్స్ సర్వేయర్లను కూడా నియమిస్తున్నామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అందరికీ పారదర్శకంగా ఉండేలా ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మిస్తే మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలమవుతుందని, అలాంటి ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. శివన్నగూడెం కింద నాలుగు గ్రామాలు ముంపునకు గురికాగా,90 శాతం పురావాసం పూర్తి చేసామని, కేవలం10 శాతం మాత్రమే మిగిలి ఉందని 10 శాతం బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గతంలో ధరణి ఉన్నప్పుడు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చాలా మందికి కాలేదని, కానీ ఇప్పుడు 30 రోజుల్లో మ్యుటేవేషన్ కాకుంటే 31 రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని తెలిపారు. భూ భారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. రికార్డుల సవరణలు చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమిని సర్వే చేయించి మ్యాప్ తో సహా పట్టా పాస్ బుక్ లో ఎక్కించే విధంగా భూ భారతిలో ఉందని తెలిపారు. రైతుల భూముల సర్వే గురించి ప్రతి రెవిన్యూ విలేజ్ కి నలుగురు లైసెన్స్ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూముల వివరాలన్నింటినీ ఆ గ్రామ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఎవరైనా ఆ జాబితాను పరిశీలించిన తర్వాత సవరణ అవసరం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శివన్న గూడెం నియోజకవర్గం పునరావాస కేంద్రాల లబ్ధిదారులకు చింతపల్లిలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసిలు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామా ఉగ్రవాదుల దాడిపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి అమరవీరుల కుటుంబాలను ఆదుకొని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి







**- బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్**

**భువనగిరి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)**కాశ్మీర్ లోని పహాల్గామాలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులు,ప్రముఖులు మేధావులు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని దాడికి ప్రధాన ప్రధాన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వహిస్తూ అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు.పట్టణం లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో,ఉగ్రదాడి నిరసిస్తూ అనంతరం కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూదేశంలో శాంతి భద్రతలు,కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల 23 మంది పర్యాటకులు తమ ప్రాణాలు కోల్పోయారని, గతంలో,కులువామా ఘటన జరిగిన సందర్భంగా అనేక కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పాటిస్తున్నామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దాడి జరిగిన తర్వాత,అత్యవసర సమా వేశాలు జరపడం విడ్డూరం అని వారు అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమర వీరుల,కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.దేశం లో హిందూ ముస్లిం సిక్ ఈసాయి అందరు కలిసి ఉంటారని బీజేపీ విడగొట్టాలని చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,రైతు మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్సూదగాని రాజు,మహిళా నాయకురాలు సిద్దుల పద్మ,రత్నపురం రోజామైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్,ఎండీ రహీం ఎండీ మఖ్బూల్,ఎండీ అంజాద్ భువనగిరి పట్టణ యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్,ఎండీ అమీర్ అలీ ఎండీ నాజిమ్,యూత్ నాయకులు నాగారం సూరజ్ మోత్కుపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు అమైండ్మెంట్ బిల్లు 2025 రద్దు చేయాలి

## - బుక్లెట్ ఆవిష్కరించిన. సూదగాని శ్రీహరి.

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** న్యాయవాదుల రక్షణ బిల్లు 2025 రద్దు చేయాలని గురువారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు )యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి అన్నారు. అమెండ్మెంట్ బిల్లు 2025 న్యాయవాదులకు నష్టం కలిగించే వాటిన్నిటిని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర కమిటీ బుక్లెట్లు రూపంలో తీసుకురావడం జరిగిందని తెలిపారు .ఆ బుక్లెట్లను ఆవిష్కరించడం జరిగింది అనంతరం, ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ,అనంతు నాగ్ జిల్లా లో పహలగంలోని బైరసు మైదానంలో 26 మంది హిందూ మతస్తులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ యాదాద్రి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. న్యాయవాదులపై దేశంలో ప్రతి రోజూ ఎదో కోర్టు న్యాయవాదుపై దాడులు జరుగుతున్నయన్నారు ప్రభుత్వ రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. న్యాయవాదుల వృత్తి మనుగడకు ఇబ్బంది కలిగించే న్యాయవాద అమెండ్మెంట్ బిల్లు 2025 ను రద్దు చేయాలని కోరారు .



ఈ మధ్యకాలంలో భారతదేశం లోపట ఏదో ఒక ప్రాంతంలోని కోర్టులలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అదేవిధంగా న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెంట రమేష్, జనరల్ సెక్రెటరీ ఐరేని కృష్ణ , ట్రెజరర్ దండబోయిన గణేష్ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ నెంబర్ బి .రేణుక. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సారాశి సంతోష , బొందుగుల నవిత, ఎరుకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్ దివ్యశ్రీ కి ఘన సన్మానం

## - రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి

**నాంపల్లి, ఏప్రిల్,24(ప్రజా జ్యోతి):**ఇటీవలే విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన కామిశెట్టి యాదయ్య, సైదమ్మ దంపతుల తృతీయ కూతురు కామిశెట్టి దివ్యశ్రీ ఎంపీసీ విభాగంలో 958 /1000 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విషయం పాఠకులకు తెలిసిందే.. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి దివ్య శ్రీ నీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కష్టపడి చదవాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పేదరికం చదువుకు ఆటంకం కాదని దివ్యశ్రీ నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ కేంద్ర రాష్ట్ర అధ్యక్షులు గాలెంక గురుపాదం, నాంపల్లి పట్టణ మాజీ వార్డ్ మెంబర్లు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పంగ కొండయ్య, గడ్డం శీను, పెరుమాండ్ల



రాంబాబు, గాదపాక సురేందర్ ,తిరుమణి మోహన్ పాల్గొని శాలువాతో సన్మానించారు. దివ్యశ్రీ ఉన్నత చదువులకు తమ వంతు సాయంగా ఆదుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు.

# ఉపాధి హామీ పథకంలో రేషన్ డీలర్లకు పని కల్పించాలి.

## :-మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు.

**మునగాల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)::** జాతీయ ఉపాధి హామీ పథకంలో రేషన్ డీలర్లకు పని కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు కేశగాని రమ ఆంజనేయులు, మిట్టగనపుల సైదులు అధికారులను కోరారు.గురువారం మునగాలలో వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లు కమిషన్ ప్రాతిపదికన మాత్రమే పనిచేస్తున్నారని, చిన్న చిన్న గ్రామాల్లో నెలవారీగా వారికి కనీసం ఐదు నుంచి 6000 కూడా కమిషన్ రాని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాము కాంటాక్ట్ బేసిక్ లోను ప్రభుత్వ జీతంతోనో జీవనం గడపడం లేదని కమిషన్ బేసిక్ తో వచ్చే కమిషన్ తో కుటుంబాలు గడవని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులు ఆఫీసర్లు అనుమతిస్తున్న మునగాల మండలంలో పనులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా సంబంధిత సూర్యాపేట జిల్లా అధికారి డి ఆర్ డి ఓ చరవాణి ద్వారా పని కల్పించాలని కోరగా వెంటనే డీలర్లకు వారి



కుటుంబ సభ్యులకు పని కల్పిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ విషయమై సంబంధిత ఎంపీడీవోలకు కూడా పని కల్పించాలని ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

# చండూరు మున్సిపాలిటీ ఆఫీసులో రికార్డులు మాయమైన దృశ్యం

## - కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన- కట్ట బిక్షం

**చండూరు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** చండూరు భవాని ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం అవగాహనసదస్సులో మాట్లాడుతున్న దృశ్యం చండూరు మండలంలో చండూరు మున్సిపాలిటీ ఆఫీసులో రికార్డులు మాయమైన దృశ్యం కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడం అలాగే చండూరు మండలం వెంచర్లు చేసినటువంటి భూములు గురించి అసైన్డ్ భూముల గురించి రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడడం జరిగింది అందుకు కలెక్టర్ స్పందించినందుకు ధన్యవాదాలు కలెక్టర్ పై విషయాలపై స్థానిక ఎమ్మార్వో గారికి వెంటనే పై సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని తెలియజేయడం జరిగింది.



# ఘనంగా చరితార్థుడు పుస్తకావిష్కరణ

**వలిగొండ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి న్యూస్)** పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రచయిత రెబ్బ మల్లికార్జున రాసిన చరితార్థుడు పుస్తకాన్ని తెలంగాణ సారస్వత పరిషత్ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. చరితార్థుడు అనే పుస్తకం దేశ ప్రధాని చేత ప్రశంసలు అందుకున్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య జీవిత చరిత్ర ను ఆ పుస్తకం లో క్షుణ్ణంగా వివరించారు. ఈ పుస్తకాన్ని తన గురువైన డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి గారికి అంకితం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ఆత్మీయ భారతి అధ్యక్షులు వాకిటి రామిరెడ్డి, బోగోజు గోవర్ధన్, అరవింద రాయుడు, ఎస్ ఎన్ చారి, మరియు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ప్రకటించాలి



**వలిగొండ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి న్యూస్)** ఈ నెల 27 న వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని విస్మరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ మహాసభ సందర్భంగా ప్రకటించాలని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి కిష్టాఫర్ అన్నారు. గురువారం ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% 10 సంవత్సరాల కాలంలో ఉద్యమకారుల మాటెత్తలేదని, తెలంగాణా ఉద్యమంలో ఉద్యకారుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, ఉద్యమంలో ఉద్యమకారులు ఎన్నో ఆటుపోట్లకు గురయ్యారని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఐన వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## :-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.




**మునగాల ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి):** –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మునగాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లు హాజరవుతున్నారు కావున ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జ్ఞాపకార్థం షెడ్ ప్రారంభం



**గుండాల, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)** మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దివంగత డా. సురేష్ కుమార్ జ్ఞాపకార్థంగా పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారం తో షెడ్ నిర్మాణం పూర్తి చేసి , ప్రిన్సిపాల్ సహధర్మపత్ని సరిత ను ఆహ్వానించారు. ఆమె చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా తన భర్త మోడల్ స్కూల్ విద్యార్థులచదువుకు , పాఠశాలకు అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి రాము, ఉపాధ్యాయులు బృందం, పూర్వ విద్యార్థులు కందుకూరి చందు,ధార సతీష్, పొన్నగాని రాజు , ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామంలో బొడ్రాయి పండుగకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరు



**చండూరు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** మునుగోడు నియోజకవర్గము సర్వేల్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం గారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు......ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను అభినందిస్తూ, పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు రాకుంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని నిత్యం పెరుగుతున్న ధరలకు ఇప్పటికే బ్రతుకులు భారంగా మారినాయని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనలు ఇవ్వకుండా ఉన్న వేతనాలనే మూడు నెలలకు ఒకసారి ఇవ్వడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామంలో తీర్మానం చేసి కార్మికులకు వేతనాలు పెంచారని అట్టివేతనాలను ఎంపీడీవో మల్టీపర్పస్ పేరుతో వేతనాలను తగ్గించి వేతనాలను కార్మికులకు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గూడూరు బుచ్చిరెడ్డి కార్మికులు గంగయ్య బాబు యాదయ్య హంసమ్మ పద్మ జయమ్మ గండమ్మ సుకునమ్మ పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా ఉమారాణి ఏకగ్రీవంగా ఎన్నిక



**నాగారం ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి.** మండల మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఉమారాణి ని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏ.పి.ఎం. శోభారాణి సమక్షంలో గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన అధ్యక్షురాలు ఉమారాణి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్నటువంటి మహిళా సంఘాలు ప్రతినెల బ్యాంకులలో పొదుపు చేసుకొని ప్రతి మహిళ అభివృద్ధిలో అగ్రగ్రామిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. మహిళ పొదుపు సంఘాలు బ్యాంకు నుండి రుణాలు పొంది వ్యక్తిగత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని, మహిళా సంఘాలకు వారి ప్రతి సమస్యల పరిష్కారం కొరకు ముందుండి పరిష్కారం చేస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నూతన కార్యవర్గ ఉపాధ్యక్షురాలుగా పేరాల సునీత, సంయుక్త కార్యదర్శిగా వడ్డే జయమ్మ, కోశాధికారిగా మల్లెపాక ఉప్పలమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈకార్యక్రమంలో సిసి యాదగిరి, కాట్రేవుల వినోద, బుర్ర బుచ్చమ్మ, ప్రవళిక, శారద, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే....

# భూభారతి చట్టం లక్ష్యం

-అధికారులు నేరుగా వచ్చి భూసమస్యలపై దరకాస్తులు తీసుకుంటారు

- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ఇంద్రియాలలో సన్నబియ్యం బువ్వతిన్న ఎమ్మెల్యే కుంభం




**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** రైతుల భూ సమస్యల పరిష్కారమే భూభారతి చట్టం లక్ష్యంమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నాడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి సంవత్సర కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని అన్నారు. ధరణి వ్యవస్థవల్ల ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయని, రైతులకు న్యాయం జరగలేదని, రైతులు తమ హక్కులను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురయ్యారని, దీనివల్ల ఆత్మహత్యలు కూడా జరిగాయని ఆవేదన వ్యక్తం చేసారు. రంగారెడ్డి జిల్లాలో సాక్షాత్తు ఓ తహసిల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన కూడా జరిగిందని గుర్తు చేశారు. కొత్త భూభారతి చట్టం రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూసమస్యలపై దరకాస్తులు తీసుకుంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. 'భూభారతి'తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని హర్షం వ్యక్తం చేశారు. అలాగే త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతు ప్రజల ఆదరణ పొందుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రాజీవ్ యువ వికాసం కింద యువతకు ఉపాధి, సన్న బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి పాలన అందించే విధంగా ఈ ప్రభుత్వంకృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి ఇంచార్జి తహశీల్దార్ నాగేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు సామ మధుసూదన్ రెడ్డి రెవెన్యూ అధికారులు నాయకులు మహిళలు రైతులు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చండూరు మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చండూరు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** రైతుల మేలు కోసం రాష్ట్రప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషమని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉందని, భూమికోసం ప్రజా ఉద్యమాలు జరిగిన సందర్భాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అలాంటి గడ్డ పై రైతులకు భూమి పై హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టమే భూ భారతి అని ఆయన అన్నారు. భూ భారతి( భూమి హక్కుల చట్టం 2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా, చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు నల్గొండ డిసిసిబి కుంభం శ్రీనివాసులు, ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, మార్కెట్ చైర్మన్ తోటి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో సాగుకాలం లేదని, పిఓబిలో భూములను నిషేధం లో ఉంచితే ఆ సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులోని సిసిఎల్ఏ కి వెళ్లాల్సి వచ్చేదని, ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమని, అలాగే ఒక సర్వే నంబర్లో ఏదైనా వివాదం వస్తే సర్వేనెంబర్ మొత్తాన్ని పి ఓ బి లో పెట్టేవారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నూతనంగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ భూ భారతి చట్టం వల్ల 90 శాతం సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు, ప్రజలు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతంలో శివన్న గూడెం రిజర్వాయర్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం డిపిఆర్ చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం 1800 కోట్ల రూపాయలతో ఏదుల నుండి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అన్నారు. ఇంకా మరికొన్ని ప్రాజెక్టులు వచ్చేలా సాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. అయితే ఇటీవల కాలంలో చండూర్ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తున్నాయని, ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం ఏర్పడి రైతులు ఈ ప్రాంతాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గతంలో ధరణిలో కొన్ని భూములు పిఓబి లో ఉండేవని, పిఓబి లో ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, 14 నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికీ ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్కోసారి సర్వే నంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయేదని, సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నంబర్ మొత్తం పిఓబి లో ఉండేదని తెలిపారు .వీటన్నిటికీ భూ భారతిలో వెసులుబాటు ఉందన్నారు .అలాగే లే ఔట్లకు సంబంధించి పరిష్కారం, సాదా బైనామాలు పరిష్కారం కూడా భూ భారతిలో ఆర్డీవోకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా మోకా మీద ఉన్న వారిని నిర్ధారించి రైతులకు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. రైతులు వారికి పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే రికార్డులను సవరించే వేసులు బాటు భూ భారతిలో ఉందని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆయా మండలాలలో గ్రామంలో భూముల వివరాలన్నింటిని అందరికీ ప్రదర్శించే విధంగా గ్రామపంచాయతీలో నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని, వీటిని ఎవరైనా చూసుకోవచ్చు అని చెప్పారు. నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి, భూ భారతి చట్టానికి గల తేడాలను, వ్యత్యాసాలను వివరించారు.అంతకుముందు తహసిల్దార్ దశరథ్ భూ భారతి చట్టంలోని విభాగాలు, లాభాలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అదనపు బాధ్యతల స్వీకరణ



**మిర్యాలగూడ,ఏప్రిల్ 24, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఐ ఎ ఎస్ అధికారి నారాయణ్ అమిత్ మాలెం పాటి గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో అంజయ్య, తదితర అధికారులు, అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ ను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించాలి - చింతలపాలెం యువత

**- కొవ్వొత్తుల ర్యాలీ, మృతులకు నివాళి**
**- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు**



**చింతలపాలెం, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం వద్ద చోటుచేసుకున్న అమాయక పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడి కు నిరసనగా చింతలపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చింతలపాలెం యువత మంగళవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి వారి మృతికి సంతాపంగా మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాలెం యువకులు మాట్లాడుతూ, ఇటువంటి అమానవీయ చర్యలు దేశం శాంతి, ఐక్యతలను చెరిపివేయలేవని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనే మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు నైతికంగా, జాతీయ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉగ్రదాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలని, దేశ సైనిక దళాలకు మరింత శక్తిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల నరేందర్ రెడ్డి, గంజి హనుమంతరావు, కట్టమూరి ఉదయ్, గులాం హుస్సేన్, మోతిరం, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపిరెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఓ ఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు

**- పహల్గాం లో ఉగ్రదాడి అమానుషం**
**- కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవివో) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పహల్గాం లో సామాన్య ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషం అన్నారు. దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పి ఆర్ ఓ ఎస్ రమేష్, పాట్రన్స్ గుండపునేని నాగేశ్వరరావు, జగనీ ప్రసాద్, సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ కె వెంకన్న, రహీం, గుండెపంగు రమేష్, హిందువులు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ పరీక్షలో.. ఓపెన్ గా అక్రమాలు...!

**- ఒకరికి బదులు మరొకరు పరీక్ష కు హాజరు**

**- సబ్ కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ తనిఖీ**

**-ఇద్దరిపై కేసు నమోదు**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 24,( ప్రజాజ్యోతి ):** ఓపెన్ టెన్త్ పరీక్షల్లో ఓపెన్ గా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి.. అడిగినంత ఇస్తే చాలు అంతా మీ ఇష్టం అన్నట్లుగా కొందరు నిర్వాహకులు వేలల్లో దండుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి... ఇది నిజం అన్నట్లుగా పరీక్షలో ఒకరికి బదులు మరొకరు రాస్తూ పట్టుబడిన సంఘటన గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. ఓపెన్ టెన్త్ పరీక్షలో ఒకరికి బదులుగా మరొకరు రాస్తున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కి అందిన సమాచారం మేరకు తహసీల్దార్ హరిబాబు తనిఖీలు చేయగా ఇద్దరు పట్టుబడినట్లు తెలిపారు. బకల్వాడ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్ పరీక్షకు దరఖాస్తు చేసిన గువ్వల శ్రీనివాస్ కు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సెంటర్ పడింది. గువ్వల శ్రీనివాస్ కు బదులుగా అప్పాముల శ్రీనివాస్ అనే మరో విద్యార్థి పరీక్ష రాస్తుండగా గుర్తించి పట్టుకున్నారు. ఈనెల 20 నుంచి ఓపెన్ టెన్త్ పరీక్షలు జరుగుతున్నప్పటికి చివరిరోజు సాంఘీక శాస్త్రపరీక్షలో అక్రమాలు జరుగు తున్నట్లు ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎంఈవోలకు ఫిర్యాదు చేశాడు. రూమ్ నెంబర్ 8లో 166 రూల్ నెంబర్లో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్నట్లు గుర్తించి పిర్యాదు చేయగా, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకుపరీక్షాకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, కోర్డినేటర్లపై విచారణ నివేదికను డీఈవోకు పంపుతామని ఎంఈవో బాలునాయక్ తెలిపారు. కాగా గురువారం పట్టణంలోని నాలుగు పరీక్షాకేంద్రాలను డీఈవో భిక్షపతి తనిఖీ చేయగా, మాస్ కాఫీయింగ్ ఘటన విషయమై విలేకరులు డీఈవోను ప్రశ్నించగా ఓపెన్ పరీక్షలు ఓపెన్ గానేజరుగుతాయని సమాధానం చెప్పడం గమనార్హం.

**-విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి- వస్కుల మట్టయ్య.:-**

పట్టణంలోని ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల నుంచి ఆయా సెంటర్లలో అక్రమంగా వేలాది రూపాయలు వసూలు చేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ధర్మానాయక్, సెంటిమేరి పాఠశాలలో దశరద్ నాయక్, బకల్వాడ పాఠశాలలో రాజు, బాలికల ఉన్నత పాఠశాలలో బాలునాయక్ విద్యార్థుల నుంచి పరీక్షల్లో కాపీ చేయించేందుకుగాను ఒక్కొక్కరి నుంచి రూ.2500 నుంచి రూ.4వేల వరకు వసూలు చేశారని ఆరోపించారు. ఒకరికి బదులుగా మరొకరు పరీక్షలు రాసేందుకు గాను రూ.5 నుంచి రూ.8వేలు వసూలు చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ముక్త్యాల బ్రాంచ్ పైప్ లైన్ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశం

**నష్టపరిహారం పెంపు విషయమై మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ**

**సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :**ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ వల్ల నష్టపోతున్న చింతలపాలెం బాధిత రైతులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ బాధిత రైతులు తమ సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారం లో భాగంగా బాధిత రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు పైప్ లైన్ వల్ల తమ పంట భూములు ముక్కలుగా విడిపోయాయని, గతంలో శివగంగా లిఫ్ట్ పైప్ లైన్ వల్ల వచ్చిన నష్టాన్ని మళ్లీ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పైప్ లైన్ పోయే భూములతో పాటు మిగిలిన ముక్కల భూములను కూడా ప్రభుత్వం సేకరించాలని, ప్రస్తుతం అందిస్తున్న భూ నష్టపరిహారం సరిపోని కారణంగా దాన్ని పెంచాలని కోరారు. స్పందించిన కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారాన్ని సమీక్షించి పెంపు అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. త్వరలో హుజూర్‌నగర్ ఆర్డీవో ఆధ్వర్యంలో మరోసారి బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ రమేష్ బాబు, అదనపు కలెక్టర్ రాంబాబు, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చింతలపాలెం బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో పహల్గాం అమరవీరులకు కొవ్వొత్తులతో ఘన నివాళి

**- పాకిస్తాన్ ముష్కరులను శిక్షించాలి**

**సూర్యాపేట జర్నలిస్టుల ఐక్యవేదిక**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో రైతు బజార్, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి వాణిజ్య భవన్ వరకు కోవత్తులతో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాక్ కవింపు చర్యలకు భారతదేశం భయపడేది లేదని, పాక్ పేరిత ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే ప్రపంచ దేశాలు స్పందించి పాకిస్తాన్ ను ప్రపంచ పటంలోని కనుమరుగయ్యేవరకు తుది మట్టించాలన్నారు. ఇలాంటి చర్యలు జరిగినప్పుడు దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలన్నారు. దేశంలో హిందూ,ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, పార్షియన్ తారతమ్యాలు లేకుండా ముక్తకంఠంతో మనమంతా భారతీయులం అనే నినాదంపై ఒకటై ఉండి పాకిస్తాన్ పిరికి చర్యలకు భారతదేశం భయపడదనే సంకేతం ప్రపంచ దేశాలకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టీవీ9 శేఖర్, ఐతబోయిన రాంబాబు గౌడ్, బంటు కృష్ణ, బుక్క రాంబాబు, గుణగంటి సురేష్ గౌడ్, పాల్వాయి జానయ్య, రాపర్తి మహేష్ గౌడ్, శీగ సురేష్ గౌడ్, విజయ్, రామకృష్ణ గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, దుర్గం బాలు, మదూరి బ్రహ్మాచారి, దోసపాటి అజయ్ గౌడ్ ,మామిడి శ్రావణ్, (బాచి) పుట్ట రాంబాబు, పడిసిరి వెంకట్, జహీర్, రామచంద్ర రాజు, మల్లికార్జున్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

